# కథావేదిక


మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

"ఇంటికి పద నీ పని చెబుతాను" తరువాతి వాక్యం అమ్మ అనకముందే పావనికి అర్థమయింది గుండెలో భయం, ఆందోళన.

కాసేపట్లో వస్తానని స్నేహితురాలింటికి వెళ్లిన పావని గంటసేపు కూర్చోవడం తప్ప. నిజమే. కానీ దానికే అమ్మకి ఇంత కోపం వస్తుందని అనుకోలేదు పావని.

# అనుబంధాలు

-ఎమ్.పద్మ



అయినా స్వర్ణని అనాలి. రెండుసార్లు లేచి బయలుదేరబోతుంటే 'కూర్చోవే' అంటూ ఆపేసింది. అయినా దాని మహిమ ఏమిటో... దానితో ఎంతసేపు మాట్లాడినా తృప్తిగా అనిపించదు. రేపు కలిసినప్పుడు దానికి నాలుగు తగిలించాలి అనుకుంది కోపంగా పావని.

అమ్మ వెనుకే ఇంట్లోకి నడిచింది పావని అక్క ఏం చేస్తోందో అనుకుంటూ. లోపల వాణి సీరియస్‌గా చదువుకోవడం గమనించి 'దీనికి అస్సలు బుద్ధిలేదు. ఇప్పుడే చదువుకోవాలా? అమ్మకి నా మీద కోపం తెప్పించడానికి కాకపోతే' ఉడుక్కుంది పావని.


పావని కూడా లోపలకు వెళ్లి కాళ్లు చేతులు కడుక్కుని వచ్చి పుస్తకాల ముందు కూర్చుంది. రెండు నిముషాల్లో చదువులో లీనమైపోయిన పావనికి అమ్మ పాలు కలిపి తెచ్చి ఇచ్చేవరకు ధ్యాసలేదు.

గ్లాసు చేతిలోకి తీసుకుంటూ "అమ్మా...సారీ.. ఇంకెప్పుడూ నీకు కోపం తెప్పించను" అంది అమ్మ కళ్లల్లోకి చూస్తూ.



## భారీ పారితోషికం

ఇప్పటి వరకూ సినిమాల్లో కలిసి నటించినప్పటికీ యాడ్స్‌లో మాత్రం విడివిడిగా నటించారు అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యారాయ్ దంపతులు. మొదటిసారిగా ఓ సబ్బుకి సంబంధించిన యాడ్స్‌కి మోడలింగ్ చేసేందుకు వీళ్లిద్దరూ ఒప్పుకున్నారట. పైగా పారితోషికం కూడా భారీగానే అందుకుంటున్నారని బాలీవుడ్ హాట్ న్యూస్. ఇద్దరికీ కలిపి 25 కోట్ల వరకూ రెమ్యూనరేషన్ తీసుకుంటున్నట్లు వ్యాపార వర్గాల్లో చర్చ సాగుతోంది. మరి అంత ఖర్చుతో యాడ్స్ చేస్తున్న ఆ కంపెనీకి ఇంకెంత లాభం అందిస్తారో ఈ సినీ దంపతులు!




అమ్మ హాయిగా నవ్వేసింది పావని తలమీద చేయివేసి.

'అమ్మయ్య...అమ్మ కోపం పోయింది. ఇంకెప్పుడూ అమ్మని బాధ పెట్టకూడదు' అనుకుంది మనసులోనే. పరీక్షలు దగ్గరకొస్తున్నాయి. అదే అమ్మ భయం.

***

సెలవురోజు కావడంవలన ట్యూషన్ పిల్లలు రారు. పావని, వాణి ఇద్దరూ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. చిన్నతనంలో వాణికి కలిగిన అనారోగ్య కారణంగా ఇద్దరూ ఒకే క్లాసులో ఉన్నారు. చదువుకుంటూనే ఇద్దరూ ట్యూషన్స్ చెబుతారు. మధ్య తరగతి కుటుంబాలలో సమస్యలు అన్నీ వారికి ఉన్నాయి. చిన్నప్పటి నుంచీ అలవాటయిన కారణంగా అవి పెద్దగా పట్టించుకోరు వారు. కారణం వారి చేతిలో అవి మాలిమి కావడమే.

రాజేశ్వరికి మాత్రం పిల్లలు ట్యూషన్స్ కూడా చెప్పి కష్టపడుతున్నారని బాధ మనసులో. కానీ తప్పని పరిస్థితులు. భర్త లేడు. వచ్చే పెన్షన్ డబ్బులు తిండికీ బట్టకీ లోటు ఉండదు. కానీ చదువులకి పూర్తిగా సరిపోవు.

పావనికి డిగ్రీ కాగానే ఉద్యోగం చేయాలనే కోరిక. వాణికి మాత్రం పై చదువులు చదవాలని ఆకాంక్ష. చదువుతోపాటు సంగీతం అంటే పిచ్చి. రెండుమూడుసార్లు ప్రయత్నించినా మధ్యలో బ్రేక్ రావడంతో ఆసక్తి తగ్గిపోయింది. అందుకేనేమో అంటారు దేనిమీదా మరీ మమకారం పెంచుకోకూడదని. తండ్రి చిన్నప్పుడే చనిపోవడంతో వారికి అమ్మ తప్ప మరో ప్రపంచం లేదు. చదువుకునే స్నేహితులు ఒకరిద్దరు అంతే. ఎప్పుడైనా వచ్చిపోతుండే బంధువులు. మరీ ఎక్కువగా రాకపోకలు సాగిస్తే ఎక్కడ సాయం అడుగుతారో అని భయపడేవాళ్లు లేకపోలేదు. పావని తల్లి రాజేశ్వరి నిదానస్తురాలు, మంచిమనిషి కావడంవల్ల ఇరుగుపొరుగుతో మంచి పేరు వుంది. వారికంటూ వున్న ఆధారం నాలుగు గదుల సొంత ఇల్లు మాత్రమే.

***

ఆ రోజు సాయంత్రం రోజులాగానే ఇంటి ముందున్న మొక్కలకు నీళ్లు పెడుతోంది పావని. పావనికి మొక్కలంటే ప్రాణం. అన్నీ పూల మొక్కలే. సన్నజాజి, మల్లె, మందారం. ఎవరింట్లో ఏ మొక్క కొత్తగా కనిపించినా అవి తమ ఇంట్లో ఉండాల్సిందే. కొందరి చేతి మహిమ కూడా వుంటుందేమో! పావని చేత్తో ఏ మొక్క నాటినా ఏపుగా, అందంగా పెరగాల్సిందే.

"అక్కా! ఈ మొక్క చూడు ఎంత బాగా వస్తోందో. ఈ పూలు చూడు ఎంత ముద్దుగా ఉన్నాయో" అంటూ వాటి గురించి ముచ్చట్లు చెబుతూనే ఉంటుంది పావని. వాణికి మాత్రం ఎంతసేపు చదువు ధ్యాసే. చదువుతప్ప వేరే ప్రపంచం పట్టించుకోదని అమ్మ అప్పుడప్పుడు విసుక్కుంటూ వుంటుంది. పై చదువులు చదవాలనే ఆమె ఆశ.

పెన్షన్ డబ్బులతో పై చదువులు సాగుతాయా? అని రాజేశ్వరి భయం. అలాంటప్పుడే పావని అంటుంది 'అమ్మా! నేను ఉద్యోగం చేస్తాను. అక్కని చదువుకోనీ. కంప్యూటర్ నేర్చుకుంటున్నానుకదా నాకు జాబ్ వస్తుందని నమ్మకం ఉంది' అని.

***

పరీక్షలు పూర్తయ్యాయి. ఇద్దరూ బాగా చదివేవాళ్లే కాబట్టి ఫలితాల గురించి దిగుల్లేదు. వాణికి మాత్రం ఎంబిఏ కానీ ఎంసిఏ కానీ చేయాలనే

ఆశ. సంగీతంలాగా ఇది ఎండమావి కాకూడదని ఆరాటం. ఉద్యోగ ప్రయత్నాలు మాత్రం ఇద్దరూ చేస్తూనే వున్నారు.

పావని స్నేహితురాలు స్వర్ణ తండ్రి కాస్త పలుకుబడి వున్న వ్యక్తి కావడంతో ఎక్కువ శ్రమ పడకుండానే ఉద్యోగం దొరికింది పావనికి.

"స్వర్ణా! నీకు చాలా థాంక్స్. ఎంతమంది స్నేహితులు నీలాగా ఉంటారు? నీ సాయం నేనెప్పటికీ మరచిపోలేను" అంది స్వర్ణ చేతులు పట్టుకుని చెమ్మగిల్లిన కళ్లతో పావని.

"నేనేం అంత గొప్ప పని చేయలేదు. మరోసారి ఇలా అంటే నేను నీతో అస్సలు మాట్లాడను" అంది స్వర్ణ.

"సారీ సారీ... ఇంకెప్పుడూ చెప్పనులే. ఏదో మనసులో ఆనందం దాచుకోలేక అలా అనేసాను" అంది పావని నవ్వేస్తూ.

"మీ స్నేహితురాళ్ల కబుర్లేనా? మాకేమన్నా పార్టీ ఉందా?" అంటూ వచ్చారు స్వర్ణ అమ్మగారు, వెనుకే నాన్నగారు.

వారి నిరాడంబరతకు ఆశ్చర్యం వేసింది పావనికి. ఆస్తిపరులైనా ఇంత మామూలుగా ఉండడం వారి సంస్కారం. అందరూ వారిలాగా ఉంటారా? ఇలాంటివారితో అనుబంధం కేవలం తన అదృష్టం అని మురిసిపోయింది పావని మరోసారి.

"తప్పకుండా అంకుల్. మొదటి జీతం రాగానే ఇస్తాను పార్టీ" అంది ఆలోచనలనుంచి బయటకు వస్తూ.

పావని మాటలకు వారు నవ్వేసారు ఆప్యాయంగా.

***

ఇంటికి వస్తూండగా దారిలో పావనికి ఒకటే ఆలోచన. తనకి జాబ్ వచ్చింది కనుక అక్క చదువుకోవచ్చు ఇక నిర్భయంగా. డబ్బుకి సమస్య లేదు. చదువుకోవాలన్న దాని ఆశ నెరవేరుతుంది.

అమ్మని ఒప్పించాలి. లేకుంటే 'ఆడపిల్లలు ఎన్నాళ్లు కష్టపడతారు. పెళ్లిళ్లు చేసి పంపాలికదా' అని అనకుండా. అక్క చదువు అయ్యాక పెళ్లి చేసుకుంటుంది అని అనుకుంది మనసులోనే.

ఆలోచనలతో వున్న పావనికి గుమ్మంలోనే ఎదురయింది రాజేశ్వరి.

"అమ్మా! నాకు ఉద్యోగం వచ్చింది" అంటూ ఆనందంగా అమ్మని చుట్టుకుంది పావని.

రాజేశ్వరి ఆనందం చెప్పనలవి కాదు. వాణి అయితే సరేసరి.

"కంగ్రాట్స్ పానీ" అంది ముద్దుగా. చెల్లెలి మీద ప్రేమ ఎక్కువయినప్పుడు అలాగే పిలుస్తుంది వాణి.

"అమ్మా నాదో చిన్న కోరిక" అంటూ ఆగిన పావని వంక ప్రశ్నార్థకంగా చూసింది రాజేశ్వరి.

"అక్కని చదువుకోనిద్దాం. నా జీతం ఎటూ వుంటుంది. ఇంకా అవసరమైతే ఇదివరకు లాగానే ట్యూషన్స్ ఉండనే ఉన్నాయి" అంది పావని తను దారిలో అనుకున్న ఆలోచనలు అమలులో పెడుతూ.

'నేనొప్పుకోను' అంటున్న రాజేశ్వరి నోటిమీద తన చేతిని సున్నితంగా ఆన్చి 'ప్లీజ్ అమ్మా! కాదనకు. మహా అయితే రెండేళ్లు. తరువాత నీ ఇష్టం. నీ ఇష్ట ప్రకారమే మా జీవితాలు ఉంటాయి" అంది అక్క తరపున కూడా తనే హామీ ఇస్తూ.

వాణి తన ఇష్టానికి తల్లి ఏమంటుందోనని ఉత్సుకతగా ఆమె వంక చూస్తూ ఉండిపోయింది.

ఓ ప్రక్కన చెల్లెలిమీద అంతులేని అనురాగం. తన కోరికని ఇలా అది తీరుస్తుండడంతో. రాజేశ్వరి మౌనంగా ఇద్దరి వంకా చూస్తూ ఉండిపోయింది ఎటూ తోచనట్లుగా.

"కాదనకమ్మా మా బంగారు తల్లివి కదా" వాణీ, పావని ఏక కంఠంతో ఒకేసారి అనేసారు తల్లి గడ్డం పట్టుకుని బ్రతిమిలాడుతూ అచ్చు తల్లి తమని అనేలాగానే.

వారన్న విధానానికి చటుక్కున నవ్వేసింది రాజేశ్వరి.

"అమ్మయ్య అమ్మ ఒప్పుకుంది" అని ఆనందంతో లోపలకు పరుగెత్తారు అప్పటివరకూ మర్చిపోయిన ఆకలి గుర్తుకు రాగా.

చెమ్మగిల్లిన కళ్లని తుడుచుకుంటూ "వీళ్లెప్పటికీ ఇలాగే అన్యోన్యంగా ఉండాలి. అదే నా కోరిక. భగవంతునికి నా ప్రార్థన" మనసులోనే అనుకుంటూ లోపలకు నడిచింది రాజేశ్వరి తృప్తిగా పిల్లలకు అన్నం పెట్టాలి అనుకుంటూ.

★

## పావురాలతో దొంగతనం

గతంలో నవాబులు, మహారాజులు, రాణులు తమ ఉత్తరాల బట్వాడా కోసం పావురాలను పంపించేవారని చదువుకున్నాం. కానీ, బెంగుళూరుకు చెందిన 26 ఏళ్ల మంజునాథ్ పావురాల్ని చక్కగా దొంగతనానికి వాడుకుంటున్నాడట. ఓ పావురాయి రెక్కలూడదీసి ఓ ఇంటి పై కప్పు మీదకి ఒడుపుగా విసిరి తన పావురం అక్కడికెగిరి వచ్చిందని ఆ ఇంటివారితో చెప్తాడు. సాధారణంగా ఎవ్వరూ కాదనరు. కనుక పావురాన్ని తీసుకునే వంకన వాళ్ళింట్లోకి వెళ్ళి ఎక్కడేవి ఉన్నాయో చూసి ఆ తర్వాత వాళ్ళెప్పుడో ఇంటి బయటకి వెళ్ళగా చూసి ఆ ఇంట్లో దూరి దోచుకుంటున్నాడట. పట్టుబడడానికి ముందు అతడెంత ఒడుపుగా ఇళ్లు దోచుకున్నాడంటే అతను దొంగిలించిన వస్తువులతో చిత్తూరు జిల్లాలో తమ ఊళ్ళో రెండు షాపులు పెట్టగలిగాడట!

## పాటేటో పార్క్

క్రోషియోలో బెలికా టౌన్లో తరతరాలుగా చాలామంది రైతులు పొటేటోల్ని పండించి శ్రీమంతులయినారుట. దానికి కృతజ్ఞతగా ఒక పొటేటో ఆకారంలో శిలా విగ్రహాన్ని స్థాపించి దానిచుట్టూ చక్కని పార్కుని నిర్మించారుట. ఆ పార్కులో పొటేటో మొక్కలు ఆకారంలో పిల్లలు ఊయలలు, పొటేటోల మీద విజ్ఞాన విషయాల శిలాఫలకాలని ఏర్పాటు చేసారుట.

-తటవర్తి

